# సారా

## సింహప్రసాద్

షాట్ ఓకే చేసి వచ్చి నిర్మాత సుబ్బ రామయ్యగారి ప్రక్కన దర్శకుడు కూలబడ్డాడో లేదో పత్రికా విలేఖరులాయన్ని చుట్టుముట్టారు.

"మీ చిత్రానికి 'సారా' అని పేరెందుకు పెట్టారు?" అని ఒకరు ప్రశ్నిస్తే, "మీది మద్య పానాన్ని చిత్రించే ఆర్ట్ ఫిల్మా?" అనడిగారిం కొకరు.

"అబ్బెబ్బే- అదేం కాదు. మాది పక్కా ఫార్ములా ఫిల్ము. సారా అనేది మా హీరోయిన్ పేరు. అంచేత ఆ పేరే చిత్రానికి పెట్టాం"

"ఎన్నో చక్కని పేర్లుండగా ఆ పేరే ఎం దుకు పెట్టారు?" అన్న ప్రశ్నకు ""ఆ పేరంటే మా ప్రొడ్యూసర్‌గార్కి మక్కువెక్కువ" అని మర్మంగా నవ్వాడు డైరెక్టర్.

విలేఖర్లు సుబ్బరామయ్యగారి వంక చూశారు. ఆయన ఆనందంగా చిరు గర్వంగా నవ్వారు వారికేం అర్థం కాలేదు. తలో వ్యాఖ్యానం చేసుకుంటూ వెళ్ళిపోయారు.

తాపీగా జేబులోంచి లంకాకు చుట్ట తీసి కొన కొరికి తుపుక్కున వూసి నోట్లో పెట్టుకుని వెలిగించారు సుబ్బరామయ్యగారు. చుట్ట పొగలో ఏవేవో దృశ్యాలు ఎన్నెన్నో దృశ్యాలు కదు ల్తోంటే తన్మయంగా చూస్తూండిపోయారాయన.

ఆ దృశ్యాల్లో ఆఖర్న మెరిసిన దృశ్యాలకి ప్రాణ ప్రతిష్ఠ చేస్తే...

* * *

ప్రభుత్వ సారాయి ఏరియా డిస్ట్రిబ్యూటింగ్ ఆఫీసు. కాంట్రాక్టర్: సుబ్బరామయ్య" అన్న

చేతులు నలుపుకుంటూ అనుసరించాడు పంతులు

"ఏమయ్యా కేషియరూ-పెట్లో ఎంతుంది?"

"ఎనభై వేలదాకా వుందండి"

"స్టేట్ బ్యాంక్‌కి పంపించమరి" అనేసి కోపంగానే స్టోర్ రూమ్‌లోకి నడిచారు.

పెద్ద డ్రమ్ముల్లోంచి సారాని చిన్న చిన్న సీసాల్లో పోసి పేక్ చేస్తున్నారు కొందరు. ఆయన్ని చూసి గౌరవ పూర్వకంగా లేచి నిల బడ్డారంతా.

పేకింగ్‌నీ స్టాక్‌నీ చూసి "వూఁ వూఁ- కాని వ్వండి, సరుకంతా అలాగే వుండిపోతోంది" జనాంతికంగా అని ఆఫీసు రూములో కొచ్చి కూలబడ్డారు.

బెక్కుతూ నిలబడ్డాడు పంతులు చెమటలు

**ఆ ఘోర వార్తల్ని పత్రికలు పతాక శీర్షికల్లో పత్రికల్లో ప్రకటించాయి హృదయవిదారకమైన దృశ్యాలని ఫోటోలుతీసి ప్రచురించాయి. గుండెల్ని పిండే కల్తీ సారా రోగుల అరుపుల్ని, కన్నీళ్ళని వర్ణించాయి.**

బోర్డు వ్రేలాడుతొన్న బల్డింగు ముందు ఆగిన కారులోంచి హడావిడిగా దిగారు సుబ్బరామయ్య గారు.

"పంతులూ ఏమోయ్ పంతులూ" అంటూ పంచె సర్దుకుంటూ లోపలికడుగు పెడుతోంటే మేనేజర్ పంతులు వణకుతూ ఎదురొచ్చి ఆహ్వా నించాడు.

"ఏంటయ్యా పంతులూ. ఏంటి సంగతి? నానాటికీ తీసికట్టు నాగంబొట్లన్నట్టు పోతుం దేటయ్యా మన బిజినెస్సూ" విసుగ్గా అంటూ లోపలికి నడిచారు.

కారుస్తూ.

"అలా చూస్తావేమయ్యా. ఎక్కౌంట్ పుస్త కాలు నా మొఖాన పారెయ్యవయ్యా"

ఒక్క వుదుటనెళ్ళి ఆ పుస్తకాలు తెచ్చి చ్చాడు

గబగబా తిరగేసి పెదవి విరిచేశారు. "అబ్బే- బొత్తిగా అమ్మకాలు పడిపోయాయేంటి పం తులూ. దొంగ సారా బట్టీలేవన్నా లెగిశాయేంటి?"

"లేదండి" బుర్ర గోక్కున్నాడు.

"జనం బుద్ధిమంతులైపోయారేంటి? మిగతా జిల్లాల్లో లాభాల మీద లాభాలొస్తావుంటే ఇక్క దెందుకు పడిపోతన్నాయంటావ్?"

"పనుల్లేని రోజులుగదండి సొమ్ములేక..."

"తాగేవాళ్ళంతా సొమ్ములుండే తాగరోయ్ పంతులూ. తాగాలనుకున్నోడు ఎలాగోలా డబ్బు పుట్టించి తాగుతాడు"

"నిన్న మొన్నటిదాకా పంచాయితీ ఎన్ని కలూ సమితి ఎన్నికలూ వున్నాయి గనుక అమ్మ కం జోరుగా సాగిందండి. మరిప్పుడు...కొత్త రోజులొచ్చేవరకూ డల్‌గానే వుంటుందండి" జంకుతూనే అన్నాడు పంతులు

సుబ్బరామయ్యగారు మాట్లాడలేదు ఎలెక్షన్ సీజన్లో తమ కంపెనీ బాగా డబ్బు చేసుకున్న మాట నిజమే. అసలంచేతే ఇప్పుడు సేల్స్ తగ్గే సరికి గంగ వెర్రులెత్తినట్లగా వుందాయనకి. ఆ సీజన్లోలా మరి రెండు మూడు నెలలు అమ్మ కాలుంటే మద్రాసెళ్ళి సినిమా తియ్యడానికి పూర్తిగా ధైర్యం వచ్చేస్తుందనుకొంటోంటే అమాంతం అమ్మకాలు డౌనైపోయాయి. అలా అని ఈ విషయాలు తన క్రింద పనిచేసే వాళ్ళకి తెలీడమూ ఇష్టంలేదు. అందుకే అన్నారు.

"ఎలక్షన్లో మాత్రం ఏం అమ్మిందిలేవయ్యా. లక్షలు పెట్టి పాటపాడిందిగాక ఈ ఎన్నికల పుణ్యమా అని పదుగుళ్ళ సర్పంచులకి తలో రెండేసి వేలు చందా ఇచ్చాంగదా. సమితి ప్రెసిడెంటు ఎలక్షన్లో ఒకాయనకి పదివేలూ ఇంకొకడికి ఎనిమిది వేలూ ఇచ్చుకోక తప్పిందిగాదు. రేపో మాపో అసెంబ్లీ ఎలక్షన్లు పెట్టేస్తారట. పార్టీ ఫండుకి కేండేట్లకి కూడా ఇచ్చుకుని చావాలిగదా. వీటన్నిటికీ పోతే ఇక మనకి మిగిలేది నెత్తి మీద చెంగేనయ్యా"

"అవున్నిజమే నండి" అన్నట్టు చూశాడు పంతులు లోపలందుకు వ్యతిరేకంగా అను కుంటున్నా.

"ఏదోలా అమ్మకాలు పెంచాలి"

పజిల్ మొఖం పెట్టాడు పంతులు.

సుబ్బరామయ్యగారి బుర్రలో ఓ మెరుపు మెరిసింది. ఆనందంగా నవ్వుకుని మీసం సవ రించుకుని లేచారు.

ఆయన సంతోషంగా కనబడేసరికి కించిత్తు ఆశ్చర్యపోతూనే తనూ ఆనందంగా మొఖం పెట్టేశాడు పంతులు.

"ఇప్పుడే అలా పోలీస్ స్టేషన్ కెళ్ళొత్తాను" పై పంచె సవరించుకుంటూ అనేశ్శి కారెక్కారు అతడి ప్రశ్నార్థకపు మొఖాన్ని పట్టించుకోకుండా.

అయిదు నిమిషాల్లో కారు స్టేషన్ ముందా గింది.

దాకంత మొఖం చేసుకుని నవ్వుతూ లోపలికి నడిచారు

"నమస్కారమండీ యస్సైగారూ"

"మీరా రండి రండి. కూర్చోండి. ఏమిటి దారి తప్పి వచ్చినట్టున్నారు" అన్నాడు యస్సై గోపాలరావు. అనేసి "ఇప్పుడే వస్తాను" అని లోపలికెళ్ళి మొఖానికింత పౌడరూ పగ్గేరాలా దట్టించి తల అందంగా వంకీలు బాగా కనబడేలా దువ్వుకొనొచ్చాడు పెదాలకి నవ్వు అంటించుకుని.

"వచ్చే సంక్రాంతి పండక్కి మా పిక్చర్ మొదలెట్టేస్తాం యస్సైగారూ. నా మాటకి మరి తిరుగుండదండోయ్. మీకందులో విలన్ వేషం ఇచ్చి తీరతానంతే. అసలింత పెర్సనాల్టీ వున్నా మీకింకా సినిమా ఛాన్సు రాకపోవడం శానా దారుణమండీ" సుబ్బరామయ్యగారన్నారు అతడ్ని వుబ్బేస్తూ.

గోపాలరావు భుజాలు రెండున్నర అంగుళాలు పెరిగాయ్. "కాలేజీ డేస్‌లో చాలా నాటకాల్లో నటించాను కూడా నండి. మర్నా బేడ్‌లక్ ఏమిటో గాని నన్నెవరూ గుర్తించడం లేదండి"

"కొంచెం ప్రయత్న లోపమేమోనని నా అనుమానం"

చాలా రకాలుగా ప్రయత్నిస్తున్నానండీ. కొత్త నటీనటులు కావాలన్న ప్రతి కంపెనీకీ ఫోటోలు పంపిస్తున్నాను. అర్నెల్ల క్రితం ఓసారి మద్రాసెళ్ళి వారం రోజులుండి వచ్చాను కూడా నండి. మొన్నీమధ్య మా బంధువులకి బంధువైన ఓ మేకప్‌మేన్‌కి వాళ్ళ ద్వారా నా గురించి ఉత్తరం కూడా రాయించానండి. ప్చ్ అయినా ఏదీ కలిసి



రావడం లేదండి. అసలీరోజుల్లో ప్రతిభకి విలువ లేదండి. ప్రతిదానికీ రికమండేషన్ కావాలి.

"అవునలాగే వుందండి లోకం. ఇంకెంతా ఓ నాలుగు నెలలు ఓపిక పట్టండి. మీ మొఖానికి రంగు పూయించకపోతే నన్నీ పేరు పెట్టి పిలవకండి."

"మీమీదే ఆశ పెట్టుకున్నాను మరేం చేస్తారో"

"ఏంచేస్తానో అన్న సందేహం మీ కక్కర్లేదు. మిమ్మల్ని పాల ముంచడం ఖాయం. దెబ్బతో టాప్ కెళ్ళిపోవడమూ ఖాయమే. ఆ విషయంలో మీరేం ఇదవ్వకండి యస్సైగారూ. అన్నట్టు... మరినేనో చిన్న పని మీదొచ్చాను..." చేతివేళ్ళకున్న వుంగరాలని సవరిస్తూ అవోలా నవ్వారు సుబ్బరామయ్యగారు.

"అదేమిటో చెప్పండి" ఆ సంగతి ముందే తెలిసునన్నట్టుగా అన్నాడతడు.

"మీకు తెలీందేవుంది మాకిద బొత్తిగా అన్ సీజన్ యస్సైగారూ. అమ్మకాలు బొత్తిగా లేవంటే నమ్మండీ. మావోళ్ళంతా గోళ్ళు కొరుక్కుంటూ కూర్చుంటున్నారు గత ఇరవై రోజుల్నుంచీ. అంచేత ఈచుట్టుపక్కల కోడిపందాలు పెట్టిద్దామనీ..."

"అది నిజమే అనుకోండీ కాని మా యస్పీ చండశాసనుడే. ఆ మధ్య భోగం మేళం పెడితే వూరుకున్నామని అంతెత్తు లేచాడు"

"యస్పీగారు మన జోలికి రాల్లెండి. అంతగా వచ్చేట్టుంటే యమ్మెల్యే గారి చేత ఓ మాట చెప్పిద్దాం ఎక్కడో మారుమూల గ్రామంలో గుట్టు చప్పుడు కాకుండా జరిగే కోడి పందేల్నాయన పట్టించుకుంటారనుకోను. ఒకవేళ పట్టించుకున్నా మీరో మాట చెబితే ఏమ్మన్ను"

"సరేలెండి ఏదోలా నేను మేనేజ్ చేస్తాన్లెండి" తను తలూపకపోతే తన మర్యాద మిగలదని అనేశాడు గోపాలరావు.

"మనోళ్ళందర్నీ మీరే చూడాలి ఓ పది రోజులు మా మీద కన్నెయ్యకూడదు" నవ్వుతూ లేచారు సుబ్బరామయ్యగారు.

"మీరింతగా చెప్పాలా అలాగే" తనూ లేచాడు.

ఇద్దరూ బయటికొచ్చారు కారు దగ్గరకి.

"ఎంత మనవూ మనవూ కావల్సిన వాళ్ళైనా మీరు పైవాళ్ళకి మామూళ్ళు, క్రింది వాళ్ళకి చిరుతిళ్ళు తినిపించాలిగదా. ఇదుంచండి" కొన్ని పెద్ద నోట్లు యస్సైన్ని చేతిలో కుక్కారు సుబ్బరామయ్యగారు ఎవరూ చూడకుండా.

అవి మెరుపు వేగంతో ఖాకీ ఫాంట్లోకి దాక్కున్నాయ్.

గోపాలరావు మరింత ఆనందంగా నవ్వాడు మరింత గౌరవంగా వీడ్కోలు చెప్పేడు.

సుబ్బరామయ్యగారు తనాఫీసు కొచ్చేసరికి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పంతుల్తో మాట్లాడుతున్నాడు.

"నమస్కారం సుబ్బరామయ్యగారూ. మీ రొచ్చారనిప్పుడే చెబుతున్నారు పంతులుగారు..."

"నమస్కారం నమస్కారం కూర్చోండి. బావున్నారా"

"మీ దయ"

"అమమ్మ. అంతా మీ దయే గాని మా దయేంలేదు" బొజ్జ అదిరేలా నవ్వారాయన.

"కొంచెం అవసరపడింది. అందుకని మామూలు కోసం..."

"ఛాఛా- మీలాంటి పెద్ద లలాటి మాటలు మాట్లాడకూడదు. నెల నెలా మా తృప్తి కోసం ఇచ్చేది మామూలెలా అవుతుంది చెప్పండి. అయినా ఈ మాత్రం దానికి మీరావాల్నా కాకితో కబురంపితే పంపే వాళ్ళంగా. ఇక నుండి పంతులూ ఒకటో తారీఖు దాకా ఆక్కుండా ముందే పంపెయ్యవోయ్ వారికి చాలా పన్లుంటాయి మరి.

పంతులు తలూపి చిన్న కవరందిచ్చాడు ఇన్స్పెక్టర్కి.

"చూస్తున్నారుగా మా సరుకెలా పేడుకుపోయిందో. కోడి పందేలు పెట్టిస్తే నాల్రోజులు మోతమోగుద్దని చూస్తున్నాం"

"నేనూ ఆ మాట అందామనుకునే మీరే మంటారోనని సంకోచించానండి. దివ్యమైన ఆలోచన. అలా కానివ్వండి. మరి నేవచ్చి చాలా సేపయ్యింది నాకు శలవిప్పిస్తే..."

"అలాగలాగే మావోళ్ళనో కంట కనిపెడుతూండాలి"

"అయ్యో మీరంతగా చప్పాలా- అలాగేనండి. అని గబగబా వెళ్ళి స్కూటర్ మీదెళ్ళిపోయాడు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్.

"కోడి పందాలు పెట్టిస్తున్నారాండి" కాస్త గాభరాగానే అన్నాడు పంతులు.

"అవునోయ్ పంతులూ. లేకపోతే సర్కారోడికి టాక్సు ఆళ్ళకీ ఈళ్ళకీ మా మూళ్ళు మధ్యలో చందాలూ ఇక మీజీత బత్తేలూ ఇయన్నీ ఎక్కడ ఏడం చెప్పు? నువ్వేం భయపడకు పంతులూ. అందరూ మనోళ్ళేలే. అందర్నీ కలిసి ముగ్గులెట్టేన్లే. నీకు తెలుసో లేదో గాని అసలీ ప్రభుత్వాలు సాఫీగా నడుస్తున్నాయంటే కొన్ని డిపార్ట్మెంటుల్లోని వుద్యోగులు సుఖంగా వున్నారూ అంటే అదంతా మన్లాటి కాంట్రాక్టర్ల చలవే" అని ఛళ్ళున నవ్వి తిరిగి అన్నారు. "మన చేమీ పాపం చెయ్యడం లేదయ్యా పంతులూ వణికిపోమాకు. ఒకేల పాపం చేసినా పెద్ద చేప నుంచి చిన్న చేప దాకా అందరికీ వాటాలుంటాయి మరింక నేనెళ్ళి సిరిపల్లి సర్పంచితో మాట్లాడి కోడి పందేల కేర్పాట్లు చేయిత్తాను చుట్టు ప్రక్కలూళ్ళలో చాటింపు కూడా ఏయిత్తాంలే. అక్కడ మన షాపెట్టించు. పది రోజులో ఇంపై రోజులో వుంటాంలే ఈ దెబ్బతో నాల్రా



## చేయూత

"ప్రతి తనయుడు తండ్రికి చేయూత నిస్తే దేశ పరిస్థితి ఎలా వుంటుంది?" అడిగాడు రంగవాదం గురువాధాన్ని.

"చేతిక్రరల పరిశ్రమ దెబ్బ తింటుంది" చెప్పాడు గుర్నాధం.

—కె. లక్ష్మణ్ ప్రసాద్ (విశాఖపట్నం)

పాయలు కళ్ళ జూడాలి. తెల్సిందా?" చుట్ట పెలిగిస్తూ ముగించారు

తలూపాడు పంతులు

"బుర్రూపితే కాదు తెలివిగా చక్కబెట్టాలి వ్యవహారం. కొంచెం కొలత తగ్గించి కొంచెం రేటు పెంచి స్పెసలను. మిగతా గొడవ మనోళ్ళు చూసుకుంటార్లే. ఏవైనా పనిబడితే ఇంటిక్కి ఫోన్జెయ్యి" అంటూ లేచి మిగతా వాళ్ళక్కూడా తగిన సూచనలూ ఆజ్ఞలూ ఇచ్చి కారువైపు నడిచారు సంతుష్టులై సుబ్బరామయ్యగారు.

సారా వాసనకంటే వేగంగా ఆ చుట్టుపక్కల వూళ్ళల్లో కోడి పందాల వార్త గుప్పుమంది

ఎలక్షన్లలో హుషారుగా తిరిగి ఆ తర్వాత పనీపాటా లేక చప్పబడిపోయిన వాళ్ళకి వేడి పుట్టింది. ఓట్ల జాతర అయిపోయినా ఇంకా కాలుదువ్వకుంటూ కారాలు నమిల్తోన్న మతాలు పందేలకి సవాళ్ళు విసిరాయి ఇక్కడి మాటని అక్కడికిటిట్టుగా అక్కడి మాటని ఇక్కడికిటెట్టుగా చేర్చి రెచ్చగొడుతున్నారు బ్రోకర్లు. హుషారు పుట్టించే కాలక్షేపం కోసం ఎదురుచూస్తున్న సంపన్నులకిది గొప్ప ఆనందం కలిగించింది. పనుల్లేక పైసల్లేక నీరసంగా వున్న కూలి నాలి జనం అప్పోసప్పోచేసి పందేలపై పుపరుగులు తీస్తున్నారు.


చుట్టుప్రక్కల ఏడెనిమిది గ్రామాలనుంచి, జనమూ కోళ్ళూ పందెగాళ్ళూ పైపందెగాళ్ళూ మంగళ్ళూ సిరిపల్లె వచ్చారు.

ఎటుచూసినా కోళ్ళ అరుపులే. జనం కేకలే. పందెగాళ్ళ కోతలే

ఆ ప్రక్కనే సారాకొట్టు పెట్టించి మరిదయ్యకి అమ్మకం బాధ్యత నప్పగించాడు పంతులు. అతడికి సాయపడ్డానికి గొడవలు జరక్కుండా చూట్టానికి మరి ముగ్గుర్ని కూడా వుంచాడు.

స.రి.గ.మ..

SASI





**తరంగాలు**

అది సైన్స్ క్లాసు. మాస్టారు పాఠం చెప్పి ప్రశ్నలడుగుతున్నారు.

"తరంగాలు ఎన్ని రకాలు?" అడిగారు గోపీని.

"రెండు రకాలు, జీవన తరంగాలు ప్రేమ తరంగాలు..." ఠక్కున చెప్పాడు గోపీ.

—పి. రమేష్ (హైదరాబాద్)

పందేలు చూడవచ్చిన పిల్లలు తిన బండారాల కొట్లవైపెళ్తోంటే పెద్దలు సారాకొట్టువైపు నడుస్తున్నారు. కాదు సారావాసన లాగుతోంది కళ్ళెం వేసి.

కొందరు హుషారుకోసం తాగుతున్నారు. కొందరు వినోదంతో అలసి తాగుతున్నారు. కొందరు నోరెండి తాగుతున్నారు. కొందరు అలవాట్లుకొద్ది తాగుతున్నారు. ఓడినవాళ్ళు దిగులు మరవడానికి తాగుతున్నారు. గెల్చినవాళ్ళు సంతోషంకొద్దీ తాగుతూ తాగిపిస్తున్నారు. ఎవరు గెలిచినా లాభపడే బ్రోకర్లు అదేపనిగా తాగుతున్నారు.

మొదటి మూడ్రోజులూ జనం బాగానేవచ్చారు గాని మరీ విరగబడలేదు.

నాలుగో రోజుకి పోలీసులు రారన్న సంగతి అందరికీ తెలిసిపోయి తండోపతండాలుగా తరలి వచ్చారు. ఎంతెత్తో దూరాన్నుంచి మరీ వచ్చారు.

బరిలో కోళ్ళూ బరిబయట వాటియజమానులూ బరిచుట్టూ పైపందెగాళ్ళూ కొట్టుకొంటోంటే కాస్త మారంలో మరిడయ్య పూరికే పోసేస్తున్నట్టుగా అమ్మేస్తున్నాడు సారా

సారాకంపెనీ జీపు రోజుకి రెండుట్రిప్పులు వేస్తోంది సరుకు సందివ్వడానికి.

మరి నాల్రోజులు గడిచేక సుబ్బరామయ్యగారికి ఫోన్‌జేశాడు పంతులు వుండబట్టలేక "అమ్మకాలు యమగా వున్నాయండి" అవటాని.

"అయితే సీజీతం పాలిక పెంచాను పో పంతులూ. జాగ్రత్తగా వ్యవహరించు సుమా" అన్నారాయన.

ఆ మాంసం ముక్కకే పరమానందభరితుడై మిగిలినవాళ్ళకి హుషారిచ్చాడు పంతులు. ఇంకా బాగాబాగా అమ్మేయ్యాలి. లాభాలు సంపాదించి పెట్టెయ్యాలి. యజమాని మెప్పు పొందాలి. అన్నదే అతడి ధ్యేయమై కూర్చుంది.

పన్నెండోరోజున జనం సముద్రం పొంగినట్టుగా వచ్చారు. అవాళ పదేసి ఎకరాల పందెముతో పాత కక్షధారులైన ఇద్దరు మోతుబరులు రంగప్రవేశం చేస్తూండటమే అందుక్కారణం. ఇక మిగిలినవాళ్ళకూడా తమ పందేల్ని అమాంతం పెంచేశారు. విజయమో వీరస్వర్గమో అన్నట్టుగా వున్నారు పందెగాళ్ళు.

న|మరిడయ్యకి అతడి అనుచరులకి క్షణం తీరిక వుండటం లేదు రెండు పూళ్ళకి చెందిన ఆమోతుబరులవెంట ఆయా పూళ్లే తరలివచ్చాయి మరి.

ఇంతలో చావు వార్త చల్లగా చెప్పేదొక్కరాడు మరిడయ్యకి. "సరుకెంతో లేదుగురూ"

వెంటనే మోటారుసైకియి టౌన్‌వైపు దౌడు తీసింది.

వార్త వినేసరికి పంతులి మొఖంలోని రక్తం పాత్రిపోయింద.

సరుకు తమదగ్గరా ఎంతో లేదు. సారా దొరకాలంటే ఇప్పటికిప్పుడయ్యే పనికాదు. మరెలా?

వేడెక్కిన బుర్రలో ఓ ఆలోచన మెదలి సుబ్బరామయ్యగారికి ట్రైట్రంక్ కాల్ చేశాడు పంతులు, భయపడుతూనే, వణుకుతూనే సంగతి వివరించాడు అమ్మకాలెక్కువయ్యాయి తప్ప తన అజాగ్రత్తేమీలేదంటూ.

అతడూహించని విధంగా సుబ్బరామయ్యగారెంతో సంతోషించారు. నవ్వుతూ మాట్లాడారు. "నీళ్ళ కలపకయ్యా పంతులూ నిషాలేదని గోలెడతారు జనం" అని ఫక్కున నవ్వి ఈ మాత్రం దానికే శివాలు తొక్కితే ఎలాగయ్యా పంతులూ. మెలథాల్‌క్లోరినో్న హైడ్రేటో ఏదోచూసి డీనేచర్డ్ స్పిరిట్లో కలపండి. నిషాకి నిషా వుంటుంది మనకి నాలుగు డబ్బులూ వస్తాయ్" అన్నారు ఇంత చిన్న విషయం నీకు తట్టలేదా అన్న ధోరణిలో.

"మ రి..." ముచ్చెమటలు కారుతోంటే అన్నాడు పంతులు.

"పర్లేదయ్యా అదేం ప్రమాదం కాదులే. అయినా అన్నిటికీ నేనున్నానుగా పాపాల భైరవుడ్ని. మన ఎనకాల నాయకుల్నించి పోలీసుల్దాకా వున్నారు. గానీ గాభరాపడక అలా కానిచ్చెయ్. నిన్ను మర్చిపోన్లే పంతులూ"

నవ్వు ఆ వెంటనే లైన్‌కట్.

డీలా పడిపోయాడు పంతులు. ఇదివరకు సరుకు తక్కువైనప్పుడు కొద్దో గొప్పో కలిపిన మాట నిజమే అయినా ఈసారెందుకో భయంగా వుందతడికి అయినా ఆ సుబ్బరామయ్యగారి ఆజ్ఞని తూ.చ. తప్పక పాటించక తప్పదు గనుక పాటించేశాడు.

జీపు సరుకుని తీసుకుని వాయు వేగంతో వెళ్ళింది.


సారా అయిపోయినందుకు మరిడయ్యని తిడుతూ దిక్కు తోచక తిరుగుతూ విసుగ్గా కోపంగా అనాసక్తిగా ఫీలవుతోన్న జనానికి జీపుని చూసేసరికి ప్రాణం లేచొచ్చింది. అమాంతం వెళ్ళిపడ్డారు.

మరోగంటగ్గాని జనం వుధృతి తగ్గలేదు

కానింతలో ఒకడు పరుగెత్తుకొచ్చి సారా తాగిన ఇద్దరికి వాంతులవుతున్నాయని చెప్పేడు

"పో పోరా. ఇదేవన్నా నాటుసారా అనుకున్నావా అదీ ఇదీ కలపడానికి. ఇది ప్రభుత్వ

**కంప్లయింట్స్....** బ్నిం+శేష్



సారా. వాళ్ళేం తిన్నారో? ఎందుకు వాంతులవు తున్నాయో ఎవడికి తెలుసు" అని ఒబాయించాడు మరిడయ్య

వార్త మోసుకొచ్చినవాడలా వెళ్ళాడో లేదో కొట్టుముందు సారా త్రాగుతోన్న ఒక బక్కోడు దభీమనిపడి వాంతులుచేసుకుంటూ కేకలు పెడుతూ కొట్టుకోసాగాడు.

వూహించని పరిణామానికి మరిడయ్యాతది తరులా భయకంపితులయ్యారు

ఏమయ్యిందేమయ్యిందని మిగతావాళ్ళు తడి చుట్టూ చేరుతోంటే మరో ప్రక్కన కలకలం కిని పించింది ఇంకో ప్రక్క హాహాకారాలు విన్పిం చాయి.

పరిస్థితి గ్రహించిన మరిడయ్యా మిగతావాళ్ళు జీపెక్కి మెరుపులా అదృశ్యమయ్యారు. ఒక్క క్షణం ఆలస్యం చేస్తే జనం చేతిలో చావు ఖాయ మని వాళ్ళకి తెలుసు!

"ఏంటి మరిడయ్యా మళ్ళీ సరుకైపోయిందా" ఆత్రుతగా అడిగాడు పంతులు.

అతడు వెంటనే జవాబివ్వలేదు. భయంగా చూస్తూ తడారిపోయిన గొంతుతో అన్నాడు 'త్రాగినోళ్ళకి వాంతులు... కొందరికి ప్రాణా పాయం..."

పంతులు చలిజ్వరం వచ్చినవాళ్ళా వణికి పోయాడు. ముచ్చెమటల్తో బట్టలు తడిసి ముద్దవు తుంటే గబుక్కునెళ్ళి రిసీవర్ అందుకుని డయల్ చెయ్యబోయే ఆగిపోయాడు.

వాచీ చూశాడు. రాత్రి తొమ్మిది గంటలు

సుబ్బరామయ్యగారు ఇంటి దగ్గరుండరీ సమ యంలో అని గుర్తొచ్చింది. హోటల్ రూమ్‌లో తాగి తందనాలాడుతూంటారనీ పలకరిస్తే కరుస్తా రనీ గుర్తొచ్చింది. మరో అప్పుడైతే సంకోచించే వాడేగానీ ఇప్పటి పరిస్థితి వేరు.

కాల్ రాగానే అంతా వివరించాడు.

సుబ్బరామయ్యగారి విసుగూమత్తు కూడా పటా పంచలయ్యాయి.

"మన ఆఫీసులోని డబ్బంతా ఇచ్చి కేషి యర్ని వాళ్ళనీ జీపులో ఇక్కడికి పంపించెయ్ ఆఫీసుకి తాళం వేసెయ్యండి. అన్నట్టింకా కల్తీ సరుకుంటే గోదాట్లో పారెయ్యండి"

"అలాగేనండి. నేనుకూడా వచ్చేయనాండీ"

"నువ్వో న్నాళ్ళొజులు దాక్కుంటే మంచి దయ్యా జనానికి నీ మీద కోపం రావొచ్చు"

"మరెలా గండీ" ఏడ్చేశాడు పంతులు.

"ఆడ పిల్లలా ఏడుస్తావేమయ్యా. ఏ పల్లెకో పోయి దాక్కో న్నాళ్ళొజులు. మిగతా సంగతి నేన్చూసు కుంటాసున్లే"

"మా తో డల్లుడి వూరెళ్తానండి"

"ఏవూరు"

"నర్సాపురం తాలూకాలోని మల్లవరమండి"

"సర్లే వెళ్లు. మనోళ్ళ నిక్కడికి పంపించెయ్ సరుకు మూడో కంటివాడికి తెలీకుండా గప్‌చిప్‌గా పారేయించు"

లైన్‌కట్ చేసి యమ్మెల్యేగారినంబరు డయల్ చేశారు సుబ్బరామయ్యగారు.

* * *

మర్నాటికి సిరిపల్లె శవాల పల్లెగా తయా రయ్యింది.

ఆ వూళ్ళోని ఆరెమ్పీ డాక్టర్ దగ్గరికీ ఆరు కిలోమీటర్ల దూరంలోని టౌన్‌లోగల ప్రభుత్వాసు పత్రికి కల్తీసారా త్రాగిన వాళ్ళని ఒండ్లమీదా సైకిళ్ళ మీద తీసుకెళ్ళారు అయినా కొందరు కోడిపందేల దిబ్బమీదా కొందరువార్లోనూ కొందరు ఇళ్ళ దగ్గర ఇంకొందరు ఆసుపత్రిలోనూ మరణించారు.

చనిపోయినవారు దాదాపు 70, 80 మంది వుంటారు. మరో 40 మంది పరిస్థితి అనుమానా స్పదంగా వుంది.

ఎటు చూసినా ఏడుపులూ తిట్లూ శాపనార్థాలూ! జనంలో గగ్గోలు బయల్దేరింది.

ప్రతిపక్షం వాళ్లు ప్రభుత్వంమీద విరుచుకు పడ్డారు అసమర్థపాలన. సారా బహిరంగవేలం, ఎక్సైజ్ పోలీస్ డిపార్టుమెంటుల్లోని అవినీతి ఈ దారుణానిక్కారణమని విమర్శించారు సుబ్బరామ య్యని అరెస్ట్ చెయ్యాలని న్యాయ విచారణ జరి పించాలనీ ప్రభుత్వం రాజీనామా చెయ్యాలని విజ్ఞప్తిచేశారు.

ఆ ఘోర వార్తల్ని పత్రికలు పతాక శీర్షి కల్లో పత్రికల్లో ప్రకటించాయి హృదయవిదార కమైన దృశ్యాలని ఫోటోలు తీసి ప్రచురించాయి. గుండెల్ని పిండే కల్తీసారా రోగుల అరుపుల్ని అయిన వాళ్ళ కన్నీళ్ళని వర్ణించాయి. పోలీసులు లింతవరకూ ఎవర్నీ అరెస్ట్ చెయ్యలేదని కూడా వ్రాశాయి.

దాంతో పైనుంచీ ప్రక్కల్నుంచీ ఆజ్ఞలూ హెచ్చరికలూ మందలింపులూ వచ్చి పడ్డాయ్.



సంబంధం

"ఏమయ్యా! నీకింకా పెళ్ళి కాలేదంటు న్నావ్; ఏమైనా దగ్గర సంబంధమున్నదా?" అడిగాడు సీతాపతి గిరిని.

"వుందండి; మా ఎదురింటి శ్యామలకీ నాకూ దగ్గర సంబంధం" చెప్పాడు గిరి.

-బి. ఎ. రాజు (ఆముదాలవలస)

అవ్వ....

ఎ. సుమలత





## ఐ, యు.

కాలేజీ బ్యూటీ దేవిని ప్రేమిస్తున్నాడు రాజన్. ఓ రోజు పార్కులో దేవి వంటరిగా రాజన్ కళ్ళబడింది.

"హలో దేవి! ఐ. కి యు కి మధ్య ఏముంటుంది?" అడిగాడు రాజన్.

"జె. కె. ఎల్. ఎమ్. ఎన్. ఓ. పి. క్యూ. ఆర్. ఎస్. టి" గబగబా చెప్పి వెళ్ళిపోయింది దేవి.

—పి. ఎస్. రాజు (వినుకొండ)

పోలీస్ డిపార్ట్‌మెంటుమీద వాళ్ళకి వేడిపుట్టి సుబ్బరామయ్యకోసం గాలించసాగారు.

ఈలోగానే సుబ్బరామయ్యగారు ఓ యమ్మెల్యేని ఓ సమితి ప్రెసిడెంటునీ తీసుకుని కలెక్టర్ దగ్గరి కెళ్ళి తనకూ కల్తీ వ్యాపారంతో ఏమీ సంబంధం లేదనీ అదంతా మేనేజర్ పంతులు స్వలాభార్జనకి చేసిన పని అనీ ప్రస్తుతం ఆతడు కన్పించడంలేదని వివరించారు అంతటితో పూరుకోక అతడిమీద పోలీసు కంప్లెట్ ఇచ్చారుకూడా

ఆ మరుసటి పేపర్లలో 'కల్తీసారా మృతుల కేసులో ప్రధాన నిందితుడు పంతులు పరారీ' అన్న వాక్యంతోబాటు 'సుబ్బరామయ్యగారి కేమీ సంబంధం లేదుట' అన్న వార్తకూడా వచ్చింది. పంతులి ఆచూకీ తెలిసిందని 24 గంటల్లో అరెస్టు చేసేస్తామన్న పోలీసు ప్రకటన కూడా అచ్చయ్యింది.

జరిగిన ఘోరానికి తన సంతాపాన్ని తెలియ జేస్తూ మృతుల కుటుంబాలకి వెయ్యేసి రూపాయలు చొప్పున ఇస్తామంటూ ప్రకటించారు ముఖ్యమంత్రి. విలేఖర్లతోబాటు ఎక్సైజ్ మంత్రి సిరి పల్లెలో పర్యటించి ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తుచేయిస్తామని హామీ ఇచ్చారు.

మరి పదిరోజులకి జనమూ పత్రికలూ ప్రతిపక్షము కూడా చప్పబడ్డారు దోషులూ ద్రోహులూ దొరల్లా తిరగసాగారు.

కాని-

తండ్రుల్ని కోల్పోయిన పిల్లలూ భర్తల్ని కోల్పోయిన భార్యలూ సోదరుల్ని కోల్పోయిన తోబుట్టువులూ కొడుకుల్ని కోల్పోయిన తల్లిదండ్రులూ దుఃఖిస్తూనే వున్నారు. ఆధారంపోయి కొందరు, ఆధారంలేక కొందరు, చేదోడు లేక కొందరు, దిక్కు తోచక కొందరు దిక్కులేక కొందరు ఆర్తితో ఆవేదనతో అలమటిస్తునారు.

ఎవరు ఎవరు ఎవరు పూడ్చగలరాలోటుని?:
ఎవరు ఆర్పగలరా దుఃఖాగ్నిని?! ఎవరు తుడవగలరా కన్నీళ్లని?!

మరో మామూలు సంగతి—

ఆ సారా శవాల మీంచి బలిసిన ఓ రాబందు మద్రాసు వైపు ఎగిరిపోయింది ఖుషీగా. ✱

